BHARATH SAMACHAR DIGITAL

4, అక్టోబర్ 2025, శనివారం | భారత్ సమాచార్

# వాగులో స్నానానికి వెళ్లి భక్తులు దుర్మరణం




**భారత్ సమాచార్.నెట్, నల్గొండ జిల్లా :** దసరా పండుగ రోజున నల్లగొండ జిల్లా దేవరచర్ల గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ నుంచి తుల్జా భవానీ అమ్మవారి మొక్కులు చెల్లించుకునేందుకు కుటుంబీకులతో వచ్చిన ముగ్గురు భక్తులు వాగులో స్నానానికి వెళ్లి నీట మునిగి దుర్మరణం పాలయ్యారు. తిరిగి సొంతూరికి వెళ్లే ముందు స్నానం చేద్దామని వాగులోకి దిగారు. మొదట ఉమాసాయికాంత్ (11) నీటిలో మునిగిపోతుండగా, అతన్ని రక్షించే ప్రయత్నంలో కేతావత్ రాము, వాంకుడావత్ పూర్ణ గోపాలభరత్ కూడా దిగారు.

అయితే దురదృష్టవశాత్తు వారికి ఈత రాకపోవడంతో ముగ్గురూ నీటిలో చిక్కుకుపోయి ప్రాణాలు కోల్పోయారు. ఒకేసారి ముగ్గురు యువకులు మృతి చెందడంతో దేవరచర్లలో విషాద వాతావరణం నెలకొంది. మొక్కులు తీర్చుకొని సంతోషంగా తిరుగు పయనమవుతున్న సమయంలో జరిగిన ఈ ఘోర ప్రమాదం కుటుంబాలను తీవ్రంగా కలచివేసింది.

**మరిన్ని కథనాలు :**

త్రిపురారం విద్యుత్తు సబ్ స్టేషన్ లో ఆయుధ పూజ

© 2025 Bharath Samachar